132) భైరవి

ప॥ ఏమిసేతు దైవమా యెన్నడు గరుణించేవో। దామెనసంసారములో దట్టువడీ మనసు॥

చ॥ యెక్కడిపగయొకో ఇంద్రియాలు నన్ను బట్టి। చక్కుముక్కు సేసి యెంచి సాధించీని।
గుక్కక యేమిసేసినకోలయొకో వెంటవెంట। వెక్కసపు పుట్టువులై వెనుతగిలీని॥

చ॥ యెన్నాళ్ళపాపమొకో యెడతెగక నాలోన। వున్నతపుగోపమై వుమ్మగిలీని।
తిన్ననై యెవ్వరిచేతితిట్టు దాకినవిధమో। విన్ననై విజ్ఞానమెల్లా వీటిబోయ దుదిని॥

చ॥ యేవేళగుణమో యెడతెగనికర్మాలు। రావిమానిజిగురై వూరక యంటీని।
శ్రీవేంకటేశుడ నీవు చిత్తములోపల నుండి। కావగగదా నీవే గతి యనవలనె॥